## అడల్ట్స్ ఓన్లీ కథ

# చూడు చక్కనైందమ్మా రాంచిలకా

**ఎన్. శివనాగేశ్వరరావు**


రాత్రి పది దాటింది. రాజేంద్రకు నిద్రపట్టడం లేదు. పట్టే సూచనలు కూడా ఏం లేవు. మెత్తటి డబుల్‌కాట్ బెడ్‌మీద ఒంటరిగా అటూ, ఇటూ దొర్లుతున్నాడు.

బయట వెన్నెల పిండార బోసినట్లుంది. కిటికీలోంచి పున్నమి చంద్రుడు వెన్నెల వెలుగులు కురిపిస్తూ కనిపిస్తున్నాడు. గాలిలో తేలి వస్తున్న నైట్‌క్వీన్ పరిమళం మత్తెక్కిస్తున్నది.

అతనికి నిద్రపట్టకపోవడానికి కారణం పుట్టింటికి వెళ్ళిన శ్రీమతి జ్ఞాపకాలు కాదు. మామూలుగా అయితే భార్యను తలుచుకునేవాడేమో! కానీ ప్రస్తుత పరిస్థితి వేరు.

అతనికి కన్నుమూసినా, తెరచినా రేపు రాబోతున్న మనోజ్ఞ రూపమే దర్శనమిస్తున్నది. ఆ అందాన్ని ఒక్కసారి కౌగిలిలో ఊహించుకుంటే మనసు మైమరచిపోతున్నది. ఇక ఆస్వాదిస్తే దేవలోకంలో విహరించినట్లే అనుకున్నాడు.

మరొకసారి మనోజ్ఞ ఫొటో తీసి చూసుకున్నాడు. ఆ ఫొటోలోని అమ్మాయి నిజంగా అందగత్తె. ఆ అందాన్ని చూస్తే రాజేంద్రకే కాదు ఏ మగాడికైనా పిచ్చి ఎక్కవలసిందే. విశాలనయనాలు, ఆ నయనాల్లోని మెరుపు, కోటేరుముక్కు, చూడగానే కొరకాలనిపించే యాపిల్ పండు లాంటి బుగ్గలు, ఎర్రని అధరాలు, ఆ అధరాల మీద కొంటెగా మెరిసే చిరునవ్వు. ఆ ఫొటోలోని మనోజ్ఞ ముగ్ధమనోహరంగా, శృంగారదేవతలా ఉంది.



ఆ వదనారవిందాన్ని బట్టి మిగతా స్ట్రక్చర్ ఊహించుకుంటే రాజేంద్రకు పిచ్చెక్కింది. నిజంగా మనోజ్ఞ ముందు.. ఐశ్వర్యారాయ్ కూడా దిగదుడుపే అనుకున్నాడు. అంత అందంగా ఉంది మనోజ్ఞ.

తనకు పెళ్ళి కాకుండా ఉండి ఉంటే ఎలాగైనా సరే ఈ సుందరినే వివాహమాడి ఉండేవాడు. లేకుంటే చచ్చేవాడిని అనుకున్నాడు రాజేంద్ర.

రాజేంద్ర, మనోజ్ఞ గురించి కలలు కంటూ, ఆమె అందాన్ని కౌగిలిలో ఊహించుకోవడాన్ని బట్టి వాళ్ళకెంతో పరిచయం ఉందనుకుంటే పొరబడినట్లే. అసలు వారిరువురూ అంతకు ముందు కలవడం కాదు కదా..కనీసం చూసుకోవడం కూడా జరగలేదు.

మరి ఆ అందం గురించి అతనంతగా కలలు కంటూ... డ్రీమ్స్‌లోకి జారుతున్నాడంటే అసలా పరిస్థితే వేరు.

ఆరోజు ఆఫీస్‌లో రాజేంద్ర డల్‌గా ఉన్నాడు. కారణం అతని భార్య నీరజ పుట్టింటికి వెళ్లి వారం కావస్తున్నది. మరోవారం వరకూ వచ్చే అవకాశం లేదు. అతనికి పెళ్ళయి ఏడాది నిండలేదు. అందుకే విరహం వేధిస్తున్నది.

వేడివేడి టీ త్రాగుతూ నీరజ గురించి ఆలోచిస్తుండగా బ్యాంకు మెసెంజర్ వచ్చి ''సార్! ఈ ఉత్తరం మీదేననుకుంటాను. చూడండి'' అని ఒక కవరు అందించి వెళ్ళిపోయాడు.

కవర్ మీద ప్రసాద్ అని ఉంది. తను పనిచేస్తున్న బ్యాంకు పేరు, ఊరిపేరు ఉన్నాయి. తన పేరు రాజేంద్రప్రసాద్. ప్రసాద్ అన్న పేరుతో ఎవరూ ఉత్తరాలు రాయరు. రాజేంద్ర పోస్టల్ స్టాంప్ చూశాడు. విజయవాడలో పోస్ట్ చేయబడిందా ఉత్తరం. దస్తూరీ చూడముచ్చటగా ఉంది.

ఆ ఉత్తరం తనది కాదని తెలిసినా రాజేంద్ర కుతూహలంతో కవర్ ఓపెన్ చేశాడు. అందులో మల్లెపూవులాంటి తెల్లటి కాగితం మీద ముత్యాల్లాంటి అక్షరాలు రాజేంద్రను పలకరించాయి.

'చి. ప్రసాద్‌కి, మామ్మగారు దీవించి రాయునది. నీవు విజయవాడలో పనిచేసేటప్పుడు మా ఇంట్లో అద్దెకున్న రోజులు మరిచిపోలేనివి. నీ వినయం, విధేయత ఇప్పటికీ నాకు గుర్తే. కులం వేరయింది కానీ లేకుంటే నా మనవరాల్ని నీకిచ్చి పెళ్ళి చేసి ఉండేదాన్ని. ఇక విషయానికొస్తాను.

నా మనవరాలు మనోజ్ఞ చదువు పూర్తయింది. ఇప్పుడది ఏదో పరీక్ష రాయడానికి విశాఖపట్నం వస్తున్నది. ఎక్కడుండాలా? అని ఆలోచిస్తుంటే నేనే నీ పేరు చెప్పాను. తోడుగా ఎలాగూ నీ భార్య ఉంటుంది కాబట్టి ఇబ్బంది ఉండదు. శనివారం రత్నాచల్‌కి విశాఖపట్నం బయలుదేరుతున్నది. ఆదివారం పరీక్ష. స్టేషన్‌కొచ్చి అమ్మాయిని రిసీవ్ చేసుకో.

నీవిక్కడున్నప్పుడు అది హైదరాబాద్‌లో చదువుకుంటూ ఉండేది. అందువల్ల దాన్ని నీవు చూడలేదు. అందుకే నీవు గుర్తుపట్టడానికి వీలుగా అమ్మాయి ఫొటో పంపుతున్నాను. నీవిచ్చిన చిరునామా కనిపించక ఉజ్జాయింపుగా రాస్తున్నాను. ఒక వేళ నీవు స్టేషన్‌కి రాకపోతే అమ్మాయి దూరపు బంధువుల ఇంటికి వెళ్తుంది. నిజానికి అక్కడకు పంపడం నాక్కిష్టం లేదు. అమ్మాయిని రిసీవ్ చేసుకోగానే ఫోన్ చేయించు. నీకు ఆశీస్సులు. ఇట్లు మామ్మగారు.' అని ఉందా ఉత్తరంలో.

ఉత్తరానికి జతపరిచిన ఫొటో చూసి రాజేంద్ర షాకయ్యాడు. నిజంగా ఫొటోలోని అమ్మాయి అప్సరసే. వయసు ఇరవై మించదు. అటువంటి అందగత్తె స్పర్శ తగిలినా చాలు జన్మధన్యం అనుకున్నాడు రాజేంద్ర.

ఉత్తరంలోని దస్తూరీ గుండ్రంగా ఉందంటే మామ్మగారు చెబుతుంటే మనవరాలు రాసి ఉంటుందని ఊహించాడు రాజేంద్ర.

విశాఖపట్నంలో తను పనిచేసే బ్యాంకుకి చాలా బ్రాంచీలు ఉన్నాయి. మామ్మగారు ఉత్తరం రాసిన ప్రసాద్ ఏదో బ్రాంచీలో ఉండి ఉంటాడు. చిరునామా స్పష్టంగా లేక ఆ ఉత్తరం తన చేతిలో పడిందని అర్థం చేసుకున్నాడు రాజేంద్ర.

ఆ ఉత్తరం తనది కాకపోయినప్పటికీ రాజేంద్ర ఆలోచనలు ఆ ఉత్తరం చుట్టూ తిరిగాయి. వస్తున్న మనోజ్ఞకు ప్రసాద్ ఎలా ఉంటాడో తెలీదు. తనే ఆ ప్రసాద్ పాత్ర పోషిస్తే ఎలా ఉంటుందా అని ఆలోచించాడు రాజేంద్ర. బాగానే ఉంటుందనిపించింది.

అలా నాటకం ఆడడంలోని మంచి, చెడుల గురించి విశ్లేషించాడు. వచ్చినమ్మాయితో తను మంచిగా మసలుకుంటాడు. అవకాశం కుదిరితే ఎంజాయ్ చేస్తాడు. లేకుంటే పదిలంగా పంపించేస్తాడు. అసలలాంటి అందమైన అమ్మాయితో మాట్లాడుతూ సమయం గడిపినా థ్రిల్లేననుకున్నాడు రాజేంద్ర. అందులో తప్పుగాని, ప్రమాదంగానీ కనిపించలేదు.

అందుకే ప్రసాద్‌గా స్టేషన్‌కి వెళ్ళి మనోజ్ఞను రిసీవ్ చేసుకోవడానికి నిర్ణయించుకున్నాడు. ఆ క్షణం నుంచి మనసులో టెన్షన్ చోటుచేసుకుంది. తెలియని థ్రిల్, ఒక రకమైన కోరిక మనసును పట్టి పీడించసాగాయి.

మామ్మగారు, శ్రీమతి తోడుగా ఉంటుందని చెప్పి మనోజ్ఞను పంపిస్తున్నది. లేదేం? అని మనోజ్ఞ అడిగితే ఏం చెప్పాలి? బంధువుల ఇంటికి వెళ్ళిపోతానని పేచీ పెడితే ఏంచేయాలి? అన్నీ ప్లాన్ చేసి ఉంచాడు రాజేంద్ర.

రకరకాల ఆలోచనలతో అతనికి నిద్ర కరువైంది. చల్లని వెన్నెల, నైట్‌క్వీన్ పరిమళం గుండెలో గుబులు పుట్టించాయి. అదృష్టం బాగుంటే రేపీసరికి మనోజ్ఞ తన కౌగిలిలో ఉంటుంది అనుకున్నాడు రాజేంద్ర. ఆ ఊహ గుండెలో గిలిగింతలు రేపింది.

అతను మనోజ్ఞ ఫొటోను ముద్దాడి 'ఐ లవ్యూ డార్లింగ్' అని గుసగుసలాడాడు.

తెలతెలవారుతుండగా నిద్రపట్టింది. కలతనిద్రలో కూడా మనోజ్ఞ రూపమే దోబూచులాడింది. అంతలో కాలింగ్‌బెల్ మోగింది. వెళ్ళి తలుపుతీస్తే ఎదురుగా పాలవాడు. మరిక ప్రయత్నించినా నిద్రపట్టలేదు.

రాజేంద్ర రైల్వే స్టేషన్‌కి ఫోన్ చేసి రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ ఎన్నింటికి వస్తుందో ఎంక్వయిరీ చేశాడు. మధ్యాహ్నం పన్నెండు అవుతుందని తెలిసింది.

స్నానం చేసి బ్రేక్‌ఫాస్ట్ కానిచ్చాడు. పదకొండు గంటల సమయంలో బయటకు వెళ్ళి స్పెషల్ బిర్యానీ తెచ్చి హాట్ ప్యాక్‌లో ఉంచాడు. మనోజ్ఞ ఇంటికి రాగానే బిర్యానీతో ఆతిథ్యం ఇచ్చి, సాయంత్రం బీచ్‌కి తీసుకెళ్ళి లైన్ చేసి, రాత్రికి దసపల్లాలో డిన్నర్ తీసుకుని, ఆ

## తీరికలేని తార

ఒక సినిమా సక్సెస్ కావాలంటే ఎన్నో కారకాలు దోహదపడతాయి. అందులో ముఖ్యంగా హీరో, హీరోయిన్లది ప్రధానపాత్ర అంతా ఒప్పుకోకతప్పదు. ఎన్టీయార్ వారసునిగా ఇండస్ట్రీలో అచిరకాలంలోనే పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసిన రక్షిత ఇప్పుడు అంతా చర్చనీయాంశమైంది. ఇటు తెలుగు, అటు తమిళం, కన్నడ చిత్రాలతో త్రిముఖ భాషా చిత్రాలతో బిజీగా ఉన్న రక్షిత చాలా గ్లామరస్‌గా తయారైంది. ఆంధ్రావాలా చిత్రంతో సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి వస్తున్న రక్షితకి నాలుగు కన్నడ చిత్రాలతో పాటూ, ఒక తమిళ చిత్రం చేతిలో ఉన్నాయి. దీంతో ఆమె కాల్షీట్ల కోసం ఎదురుచూసే నిర్మాతలు ఎక్కువైపోయారు.



## అసాధారణ ప్రతిభ

**కొంతమంది తారలు చిత్రాల్లో తక్కువగా నటించినా అవి చాలాకాలంపాటు ప్రేక్షకుల మదిలో నిలిచిపోతాయి. ఈ మధుర జ్ఞాపకాల్ని అప్పుడప్పుడూ నెమరేసుకుంటారు. అసలు విషయానికొస్తే టాబూ ఓ చిత్రంలోని నటనతో ప్రముఖుల ప్రశంసలందుకుంటోంది. మఖ్‌బూల్ చిత్రంలో ఆమె నటనకి అమితాబ్ ప్రశంసల జల్లు కురిపించాడు. అదీ జితేంద్ర దగ్గర. ఈ కితాబు ఆమెకి మరింత ఉత్సాహాన్నిచ్చింది. 'పదిమందీ మెచ్చే చిత్రాల్లోనే నేను నటిస్తాను. వారి ఆకాంక్షల్ని నెరవేర్చడానికి నేనెప్పుడూ సిద్ధమే' అంటోంది టాబూ. అన్నట్టు ఎంత ఎత్తుకెదిగా ఒదిగి ఉంటే మనస్తత్వం బాగా అలవర్చుకుంది టాబూ. కీపిటప్ టాబూ!**



తరువాత శృంగారవీణ పలికించాలని రాజేంద్ర ఆలోచన.

రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ వచ్చేసరికి పన్నెండున్నర అయింది. రాజేంద్ర టెన్షన్‌గా మనోజ్ఞ కోసం ప్లాట్‌ఫాం మీద వెదికాడు. రెండు నిముషాలకు అతని కళ్లముందు మెరుపు మెరిసింది. చిన్న సూట్‌కేస్ చేతిలో పెట్టుకుని బెదురుగా అటూ, ఇటూ చూస్తూ కన్పించింది మనోజ్ఞ. అతని హృదయం లయ తప్పింది.

ఆమెను సమీపించాడు. మంచి పెర్‌ఫ్యూమ్ పరిమళం అతన్ని తాకింది. ''హలో!'' అని పలకరించాడు.

''మీరు..'' అని సందిగ్ధంగా చూసింది మనోజ్ఞ.

''ఐయామ్ ప్రసాద్. మామ్మగారు రాసిన ఉత్తరం అందింది'' అన్నాడు రాజేంద్ర.

''థాంక్ గాడ్! మీరు రారేమోనని భయపడ్డాను'' మనోజ్ఞ సోగకళ్లల్లో రిలీఫ్ తొంగిచూసింది.

''ఆ సూట్‌కేస్ ఇటివ్వండి'' అంటూ చొరవగా ఆమె చేతిలోని సూట్‌కేస్ అందుకోబోయాడు. ''వద్దు'' మొహమాటపడింది మనోజ్ఞ. అయినా రాజేంద్ర అందుకున్నాడు.

అలా అందుకోవడంలో ఆమె చేయి, అతని చేతికి తగిలింది. తీయని అనుభూతి చెందాడు.

ఇద్దరూ స్టేషన్ బయటికొచ్చారు. ''బస్సులో వెళ్దామా?'' అడిగింది మనోజ్ఞ.

''స్కూటర్ తెచ్చాను'' అని చెప్పాడు.

అతని వెనక కూర్చోవడానికి ఇబ్బంది పడింది మనోజ్ఞ.

'మరీ బెదురులా ఉంది' అనుకున్నాడు రాజేంద్ర.

అతను స్కూటర్ స్టార్ట్ చేశాడు. మనోజ్ఞ ఇద్దరికీ మధ్యన సూట్‌కేస్ పెట్టింది. టచింగ్ మిస్ అయినందుకు బాధపడ్డాడు రాజేంద్ర. మాటల్లో ఆ అమ్మాయి బ్యాంకు టెస్ట్ రాయడానికి వచ్చిందని తెలిసింది. పరీక్ష ఏ కాలేజ్‌లోనో అడిగి తెలుసుకున్నాడు.

స్కూటర్ డాబా గార్డెన్స్‌లోని ఒక బంగ్లా ముందు ఆగింది. అతను ఇంటి తాళం తీస్తుంటే ''ఇంట్లో ఎవరూ లేరా?'' అని బిక్కముఖం వేసింది మనోజ్ఞ.

''నా మిసెస్ ఉంది. బంధువు ఒకరికి ఒంట్లో బాగాలేదని తెలిసి హాస్పిటల్‌కి వెళ్లింది. వచ్చేస్తుంది'' తడబడకుండా అబద్ధం చెప్పాడు రాజేంద్ర. అయినా మనోజ్ఞ అతని వంక భయంగానే చూసింది. అది గమనించిన రాజేంద్ర చిన్నగా నవ్వుతూ ''భయపడకండి. ఐయామె జెంటిల్మన్. ప్లీజ్ కమిన్'' అని లోపలికి నడిచాడు.

మనోజ్ఞ అతన్ని అనుసరించింది.

''ప్లీజ్ బీ సీటెడ్'' సోఫా చూపించాడు రాజేంద్ర. సూట్‌కేసు ఒక ప్రక్కన పెట్టి సోఫాలో ఒదిగి కూర్చుంది మనోజ్ఞ.

రాజేంద్ర ఫ్రిజ్ తెరిచి కూల్‌డ్రింక్ తెచ్చి మనోజ్ఞకు అందించాడు. ''థ్యాంక్స్'' డ్రింక్ తీసుకుంది మనోజ్ఞ. ఆమె నోటినుంచి వస్తున్న ప్రతి మాట అతనికెంతో ముద్దుగా అనిపించాయి. అదే మాట చెప్పాడు.

''మీ మాటలు ముద్దుముద్దుగా చిలక పలుకుల్లా ఉన్నాయి'' అని.

ఆమె వదనంలో సంతోషం తొంగిచూసింది. ''అమ్మమ్మ కూడా ఇలానే అంటుంది'' అంది.

డ్రింక్ త్రాగడం పూర్తయ్యాక ''అమ్మమ్మకు ఒకసారి ఫోన్ చేస్తాను'' అంది. రాజేంద్ర ఫోన్ ఎక్కడుందో చూపించాడు. మనోజ్ఞ కాల్‌చేసి, బాత్రూమ్‌కి వెళ్లి ఫ్రెషప్ అయి వచ్చింది.

అప్పటికి రాజేంద్ర డైనింగ్ టేబుల్ మీద అన్నీ సర్ది ఉంచాడు. మనోజ్ఞతో-

''నీరజ అన్నీ తయారుచేసి వెళ్లింది'' అని చెప్పాడు.

బిర్యానీ రుచి చూసిన మనోజ్ఞ ''చాలా బాగుంది. వచ్చాక నీరజగార్ని అభినందించాలి'' అంది.

రాజేంద్ర ఆమె కళ్లల్లోకి చూసి నవ్వుతూ ''మీరేం సోప్ వాడతారు? మంచి సువాసన వస్తున్నది'' అని మాటల్లోకి దించాడు. చిరుసిగ్గుతో సోప్ పేరు చెప్పింది మనోజ్ఞ.

అతనామె ఫీలింగ్స్ గమనించాడు. మనోజ్ఞ కోపగించుకోలేదు. అందంగా సిగ్గుపడింది. రాజేంద్రకు హుషారు వచ్చింది.

''ఇంతకుముందు వైజాగ్ చూశారా?'' అని అడిగాడు.

''లేదు. ఇదే ఫస్ట్‌టైం'' చెప్పింది మనోజ్ఞ.

''అయితే సాయంత్రం బీచ్‌కి వెళ్దాం. మీరు బాగా ఎంజాయ్ చేస్తారు'' అన్నాడు రాజేంద్ర.

మనోజ్ఞ అతని వంక సీరియస్‌గా చూసింది. రాజేంద్ర భయపడ్డాడు.

''మీరు నన్నలా అండి, గండి అంటే నేనెక్కడికీ రాను'' అంది మనోజ్ఞ. అతనా మాటకు రిలీఫ్‌గా ఫీలయ్యాడు.

''మరేం అనను?'' అన్నాడు.

''మమ్మా!'' అనండి అంది మనోజ్ఞ.

''అలాగే!'' అన్నాడు రాజేంద్ర.

''నీరజగారు ఇంకా రాలేదు'' గుర్తుచేసింది మనోజ్ఞ. భోజనం అయ్యాక ఫోన్ చేస్తానన్నాడు రాజేంద్ర.

తరువాత ఫోన్ చేసినట్లు నటించి మనోజ్ఞతో ''నీరజ సాయంత్రం డైరెక్ట్‌గా బీచ్ దగ్గరకు వచ్చేస్తానని చెప్పింది. హాస్పిటల్ అక్కడకు దగ్గరే'' అని చెప్పాడు.

''కొంచెంసేపు చదువుకుంటాను'' అని మనోజ్ఞ గదిలోకి వెళ్లింది. రాజేంద్రకు ఏం చేయాలో తోచలేదు. ఇంట్లో అందమైన అమ్మాయి ఉంది. అంతకుమించి ఏకాంతం. పిచ్చెక్కినట్లయింది.

అరగంట తరువాత టీ కప్పుతో మనోజ్ఞ గదిలోకి వెళ్లాడు. పడుకుని జనరల్ నాలెడ్జ్ పుస్తకం తిరగేస్తున్న మనోజ్ఞ, రాజేంద్ర టీ తేవడం గమనించి ''మీకెందుకు శ్రమ?'' అని నొచ్చుకుంటూ పైకి లేచి కూర్చుంది.

''ఇందులో శ్రమేం ఉంది? నేను విజయవాడలో ఉన్నప్పుడు మీ అమ్మమ్మగారు నాకెంతో చేశారు'' చెప్పాడు రాజేంద్ర.

''అవన్నీ అమ్మమ్మ నాకు చెప్పింది. మీ గురించి విన్న ప్రతిసారీ మిమ్మల్ని చూడాలనిపించేది. ఇలా చూడగలిగాను'' అంది మనోజ్ఞ.

''చదువుకోండి. నేను వెళ్తాను'' అని బయటకు నడవబోయాడు రాజేంద్ర.

''ఫర్లేదు. కూర్చుని కబుర్లు చెప్పండి'' అంది మనోజ్ఞ.

ఆ అమ్మాయి దారిలోకి వస్తున్నట్లనిపించింది.

అతను బెడ్‌మీద ఆమెకు కాసింత దూరంగా కూర్చుని ''మామ్మగారు నా గురించి ఇంకేం చెప్పారు?'' అని ప్రశ్నించాడు.

''మీరు చాలా మంచివారని, బుద్ధిమంతులని, సరదాగా ఉంటారని చెప్పింది''

''మరి నన్ను చూస్తే అలానే అనిపించిందా?''

''అవేకాక మీలో మరికొన్ని క్వాలిఫికేషన్స్ కూడా ఉన్నాయనిపించింది''

''ఏమిటో అవి?'' కుతూహలంగా అడిగాడు రాజేంద్ర.

''ఇప్పుడు కాదు తరువాత చెప్తాను'' రాజేంద్ర ఎంతగా అడిగినా మనోజ్ఞ మనసులోని మాట చెప్పలేదు.

సాయంత్రం ఇద్దరూ స్కూటర్‌మీద ఆర్కే బీచ్‌కి వెళ్లారు. మధ్యాహ్నం మిస్సయిన టచింగ్స్ ఇప్పుడు దొరికాయి రాజేంద్రకి. మందుకొట్టకుండానే కిక్ ఎక్కిన ఫీలింగ్ కలిగింది.

బీచ్‌లో ఇద్దరూ ఐస్‌క్రీం తిన్నారు. ''మీ శ్రీమతి రాలేదు'' బాధపడింది మనోజ్ఞ.

రాజేంద్ర సెల్‌ఫోన్ తీసుకుని రింగ్ చేసి మాట్లాడినట్లు నటించి ''పరిస్థితి కొంచెం సీరియస్‌గా ఉందట. రాత్రికి వచ్చేస్తానని నీతో చెప్పమంది'' అన్నాడు.

బీచ్‌లో రాజేంద్ర వేసిన జోక్స్‌కి మనోజ్ఞ పగలబడి నవ్వింది. ఆమె అలా నవ్వుతున్నప్పుడు అతని చూపు ఎత్తయిన ఆమె ఎదమీద పడింది. తన చూపు మనోజ్ఞ గుర్తించిందో, లేదో రాజేంద్రకి అర్థం కాలేదు.

బీచ్ నుంచి మనోజ్ఞని దసపల్లాకి తీసుకెళ్ళాడు.

''రెస్టారెంట్‌కెందుకు?'' అంది మనోజ్ఞ.

''నీరజ వంట చేయలేనని చెప్పింది. మనం డిన్నర్ తీసుకుని తనకు పార్సిల్ తీసుకుపోదాం'' అన్నాడు.

బీచ్‌కి, రెస్టారెంట్‌కి వెళ్లడంలో మనోజ్ఞ రాజేంద్రకి చేరువైంది. ఈసారి స్కూటర్ మీద ఫ్రీగానే కూర్చుంది. మధ్యమధ్యలో అతని వీపును తాకుతూ గిలిగింతలు రేపింది.

ఇల్లు చేరారు. తలుపులు తాళం తీస్తుంటే ''ఇంకా రాలేదు నీరజగారు'' అంది మనోజ్ఞ.

''వచ్చేస్తుంది. ఒకవేళ రాకపోతే నీకు భయమా?'' అని అడిగాడు రాజేంద్ర.

''భయం ఎందుకు? మీరున్నారుగా?'' అంది మనోజ్ఞ అమాయకంగా. ఆమె అమాయకత్వం నచ్చింది రాజేంద్రకు.

''స్నానం చేసి వస్తాను'' అని బాత్‌రూంలో దూరింది మనోజ్ఞ.

పావుగంట తర్వాత మనోజ్ఞ నైటీతో వచ్చింది.

''నీరజ ఫోన్ చేసింది. హాస్పిటల్లో ఉన్నతని పరిస్థితి బాగాలేదట. వాళ్ళు రానీయడం లేదని చెప్పింది'' అన్నాడు.


''పోన్లెండి. కష్టంలో ఉన్నప్పుడే తోడు అవసరం'' అంది మనోజ్ఞ పెద్ద ఆరిందలా.

ఒంటరిగా ఉండడానికి భయపడనందుకు, వెళ్లిపోతానని మారాం చేయనందుకు రాజేంద్ర ఎంతో రిలీఫ్‌గా ఫీలయ్యాడు.

ఆమెను ఎలా దారిలో పెట్టాలా? అని ఆలోచిస్తుండగా ''వెన్నెల బాగుంది. కొంచెంసేపు డాబా మీద కూర్చుందామా?'' ప్రపోజ్ చేసింది మనోజ్ఞ.

## కొత్త ఉత్సాహం

**చేతిలో నాలుగైదు సినిమాలుండి షూటింగ్‌లతో బిజీగా ఉంటే ఏ హీరో/హీరోయిన్‌కైనా అంతకన్నా కావాల్సిందేం ఉంటుంది చెప్పండి. శిల్పా పరిస్థితి కూడా ఇప్పుడలాగే ఉంది. మిలింద్ సోమన్, ఇషా డియోల్‌ల కొత్త చిత్రం 'కహీన్ ఆగ్ నా లగ్ జాయె'తో పాటూ, రేవతి నిర్మిస్తున్న 'ఫిర్ మిలేంగె'లో ఆమె నటిస్తోంది. దీంతో పాటూ క్వామోష్, గర్వ్‌లో నటించేందుకు కాల్షీట్లు ఇచ్చేసింది. అన్నట్టు కహీన్..చిత్రాన్ని పార్థోఘోష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాలన్నీ పూర్తయ్యేటప్పటికి ఆమె ఇంకా బిజీగా మారే అవకాశం ఉంది. ఈ బిజీ జీవితం ఆమె ఉత్సాహాన్ని మరింత పెంచేసిందంటున్నారు. పాత జ్ఞాపకాలు మరిచిపోవాలంటే ఇలాంటి వ్యాపకాలు కావాల్సిందే.**



## ప్రత్యేక ఆకర్షణ

కాలమాన పరిస్థితులు ఎవరినైనా మార్చేస్తాయి. అందాలతార రవీనా అటు బాయ్‌ఫ్రెండ్‌తో తిరుగుతూనే తన లైఫ్ స్టయిల్‌ని అకస్మాత్తుగా మార్చేసుకుంది. అసలు సంగతికొస్తే మొన్నామధ్య హైదరాబాద్‌లో జరిగిన చిన్నారుల చలనచిత్ర పండుగకి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించిన రవీనా ఇప్పుడు అంతటా చర్చనీయాంశమైంది. ఈమె ఇమేజ్‌ని క్యాష్ చేసుకోవడానికి సమాజ్‌వాదీ పార్టీ వారు ఈమెని రాజ్యసభకి ఎంపికచేయాలని చూస్తున్నారు. రాజకీయాల్లో ఇప్పటికే ఎంతోమంది గ్లామర్ తారలు రాజ్యమేలుతున్నారు. డ్రీంగర్ల్ హేమమాలినీకి తోడుగా ఈమెని కూడా పెద్దలసభకి పంపాలనుకుంటున్నారు. అదే జరిగితే పెద్దల సభలో ఈ ఇమేజ్‌తారలు ప్రత్యేకాకర్షణగా నిలుస్తారేమో!

రాజేంద్ర డాబామీద పరుపు వేశాడు. ఇద్దరూ కొంచెం చేరువగానే కూర్చున్నారు.

''మధ్యాహ్నం నా దగ్గర ఉన్న క్వాలిఫికేషన్స్ తరువాత చెప్తానన్నావు. ఇప్పుడు చెప్పు'' గుర్తుచేశాడు రాజేంద్ర. మనోజ్ఞ ఒక్కక్షణం అతని వంక చూసి తలదించుకుని చెప్పింది.

''మీరు అందంగా ఉంటారు. అంతకుమించి చూపులతోనే కొరుక్కుతినేయగలరు'' అంది.

ఆ మాటకు రాజేంద్ర గుండె గుబగుబలాడింది. మనోజ్ఞ తనకంటే ఫాస్ట్‌గా ఉందనుకునే సరికి తను ఆలస్యం చేస్తున్నానన్న ఆదుర్దా కలిగింది.

అతనామె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. మనోజ్ఞ అభ్యంతరం చెప్పలేదు. ''ఈ క్షణాలు జీవితంలో మరచిపోలేను. మనసులోని మాట చెప్తేస్తున్నాను. అమ్మమ్మ మీ గురించి చెబుతుంటే మిమ్మల్ని పెళ్లి చేసుకోవాలనుకునేదాన్ని. మీ పెళ్లయి పోయిందని తెలిసి చాలా అప్‌సెట్ అయ్యాను. అయినా ఒక్కసారి మిమ్మల్ని చూడాలని...ఒకే ఒక్కసారి ముద్దాడాలని అనిపించేది'' చెప్పింది మనోజ్ఞ.



ఆమె మనసు అతనికి అవగతం అయింది. మరిక తాత్సారం చెయ్యలేదు. మనోజ్ఞ చేతిని మృదువుగా ముద్దాడాడు. ఆమెకు మరింత చేరువగా జరిగి మెల్లగా కౌగిలిలోకి తీసుకున్నాడు. ఒక్క క్షణం అతని కౌగిలిలో నలిగిన మనోజ్ఞ అతనికి దూరంగా జరిగి ''ఇప్పుడే వస్తాను'' అని క్రిందకు వెళ్లింది.

రాజేంద్ర ఆమె కోసం ఆత్రుతగా ఎదురుచూడసాగాడు.

అయిదు నిముషాల తరువాత మనోజ్ఞ చేతిలో పాల్గాసుతో వచ్చింది. పాల్గాసు అందుకుంటూ ''ఏమిటిది?'' అన్నాడు.

''మిమ్మల్ని పెళ్ళిచేసుకుంటే ఫస్ట్‌నైట్ ఇలా మీకు పాల్గాసు అందించాలని కలలుగన్నాను. ఆ ఛాన్స్ లేదుకదా! అందుకే ఇలా ఇస్తున్నాను'' మనోజ్ఞ మాటల్లో విషాదం తొంగిచూసింది.

రాజేంద్ర పాల్గాసు ఖాళీచేసి, తమకంతో ఆమెను కౌగిలించుకున్నాడు.

''ఇక్కడ వద్దు. క్రిందికి పోదాం'' ముద్దుముద్దుగా చెప్పింది మనోజ్ఞ.

''నిన్ను చిలకా అని పిలుస్తాను'' అన్నాడు రాజేంద్ర.

''మీ ఇష్టం'' హస్కీగా అంది మనోజ్ఞ.

ఇద్దరూ మెట్లుదిగి క్రిందకు వచ్చి బెడ్‌రూం చేరారు. రాజేంద్ర సుడిగాలిలా ఆమెను చుట్టేశాడు.

★ ★ ★

తెలతెలవారుతుండగా రాజేంద్రకు మెలకువ వచ్చింది. ప్రక్కన మనోజ్ఞ లేదు. బాత్‌రూంలో నీళ్ళ సవ్వడి వినవస్తున్నది. రాత్రి సంఘటన గుర్తుకొచ్చింది. ఎదలో తీయని అనుభూతి. పక్కచెదిరినట్లు.. డ్రెస్ నలిగినట్లు అనిపించలేదు. ఒంట్లోని వేడి కూడా తగ్గినట్లు అనిపించలేదు.

రాజేంద్ర మనసు ప్రమాదం శంకించింది. అతనిప్పుడు పూర్తిగా స్పృహలోకి వచ్చాడు. మెడలోని గోల్డు చెయిన్, చేతికి ఉండే వాచీ, ఉంగరాలు లేవు. పరుగున వెళ్లి బాత్‌రూం తలుపు తెరిచి చూశాడు. అక్కడ మనోజ్ఞ లేదు. ఇంట్లో కూడా ఎక్కడా లేదు.

బీరువా తెరిచి చూస్తే క్రితం రోజు తీసుకున్న జీతం డబ్బు పదివేలు, వెండిసామాను మాయమయ్యాయి.

రాజేంద్రకు జరిగిన మోసం అర్థం అయింది. తనుతెచ్చిన చిలక మామూలు చిలక కాదు. మాయచిలక. కమ్ముకున్న కామపు పొరలు తొలిగాక అలోచిస్తే అర్థమయింది. మామ్మగారి పేరుతో మనోజ్ఞ రాసే లెటర్‌లోని అడ్రస్ క్లియర్‌గా ఉండదు. అది ఎవరో ఒకరు తెరిచి చూస్తారు. అందమైన అమ్మాయి అప్పనంగా దొరుకుతుందనుకుంటారు. ఆ అమ్మాయిని ట్రాప్ చేయాలనుకుని తామే ట్రాప్‌లో పడతారు.

రాజేంద్రకు తన దగ్గర బెదురుగా...బిడియంగా.. అమాయకంగా నటించిన మనోజ్ఞ గుర్తుకువచ్చింది. చిలక మీదకు తాను వలని విసురుతున్నానని అనుకున్నాడే గానీ ఆ చిలకే తనమీద వల విసిరిందని అర్థం చేసుకోలేకపోయాడు.

'చిలక ఎగిరిపోయింది. మరిక దొరకదు' అని గ్రహించిన రాజేంద్ర కుప్పకూలిపోయాడు.

☆